# తొలి అక్షరం

చైర్మెన్ & ఎడిటర్ పస్తం సైదులు

## తెలుగు దినపత్రిక

Epapper www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు సంపుటి : 01 సంచిక - 208 పేజీలు - 6 గురువారం 20 జూన్ 2024



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## 21న తెలంగాణ కేబినెట్ భేటీ..

### రుణమాఫీపై చర్చ!

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలో జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.ఆగస్టు 15లోగా రైతు పంట రుణాల మాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో.. ప్రధానంగా ఇదే అంశంపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.రుణమాఫీకి సుమారు రూ.30వేల కోట్లు, రైతుభరోసాకు మరో రూ.7వేల కోట్లు అవసరమవడంతో.. నిధుల సేకరణ ఎలా అనే అంశంపైనా మంత్రివర్గంలో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. రుణమాఫీతోపాటు, అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాతో పాటు పలు అంశాలపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది.



## పుడమి తల్లికి ప్రణమిల్లి

- కేంద్రమంత్రిగా తొలిసారి కరీంనగర్ చేరుకున్న బండి సంజయ్‌ది
- అడుగడుగునా బీజేపీ కార్యకర్తల అభిమానం
- భారీ స్వాగతం పలికిన శ్రేణులు

**తొలి అక్షరం/భగత్‌నగర్, జూన్ 19 :** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఎంపీ బండి సంజయ్‌కుమార్ బుధవారం తొలిసారి కరీంనగర్‌కు చేరుకున్నారు.కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి తొలిసారి కరీంనగర్ వచ్చిన ఆయనకు నగరంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ సంఖ్యలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి గజమాలతో సత్కరించారు. మంగళ హారతులు, పూల మాలలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. కరీంనగర్ కమాన్ చౌరస్తాలో పుడమి తల్లికి ప్రణమిల్లి, తెలంగాణ, కరీంనగర్ ప్రజలకు సాష్టంగా నమస్కారంతో పాదాభివందనం చేసి భారీ ర్యాలీతో తరలివెళ్లారు. భారీ క్రేన్‌లతో గజమాలలు, పూల వర్షంతో కార్యకర్తలు, నాయకులు తమ అభిమానం చాటుకున్నారు. జై బీజేపీ, జైజై నరేంద్రమోదీ భారత్ మాతాకీ జై అంటు నినదిచారు. గీతాభవన్ చౌరస్తాలో బండి సంజయ్‌కు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వచ్చి స్వాగతం పలికారు. ముస్లీం నాయకులు బండి సంజయ్‌కుమార్‌ను గజమాలతో సత్కరించారు. కోర్టు చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికిపూల మాల వేసి నివాలులర్పించారు. చైతన్యపురిలోని అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు వేద మంత్రోచ్చారణతో సంజయ్‌కు ఆశీర్వాదం అందించారు. అనంతరం ఇంట్లో సతీమణి హారతి పట్టగా కుటుంబీకులు ఘన స్వాగతం పలికారు. అమ్మ ఆశీస్సులు తీసుకుని, తననుకలిసేందుకు వచ్చిన కార్యకర్తలు నాయకులతో మాట్లాడారు.

### పోలీసుల గౌరవ వందనం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు డీసీపీ లక్ష్మీనారాయణ, నగర ఏసీపీ నరేందర్, ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. కేంద్ర మంత్రి పదవి కరీంనగర్ ప్రజలు, బీజేపీ కార్యకర్తల భిక్ష అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ అన్నారు. మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విలేకులతో మాట్లాడారు. కేసీఆర్ మూర?పుపాలనపై పోరాడితే నాతోపాటు, కార్యకర్తలు లాఠీ దెబ్బలు తిని, జైళ్లకు వెళ్లారన్నారు. ప్రజా సంగ్రామ యాత్రలో నాతో కలిసి కష్టాలను లెక్క చేయకుండా 155రోజుల పాటు 1600 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కష్టపడ్డారన్నారు. కార్యకర్తలు పడ్డ శ్రమతోనే ఈ రోజు నాకు కేంద్ర మంత్రి పదవి వచ్చిందన్నారు. కరీంనగర్ ప్రజలు, కార్యకర్తలకే ఈ పదవిని అంకితమిస్తున్నానన్నారు. కరీంనగర్ ప్రజలకు తెలంగాణ రాష్ట్రానికి సెల్యుట్ చేస్తున్నానన్నారు. కార్పొరేటర్ నుంచి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఎదిగానంటే ఇది కేవలం బీజేపీ వల్లే సాధ్యమయిందన్నారు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో అక్రమంగా సంపాదించుకోవడానికో కాదని, దేశరక్షణ, ధర్మరక్షణ, సమాజ సంఘటితం కోసం తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తానన్నారు. రాజకీయాలకతీతంగా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం పదవిని ఉపయోగిస్తానన్నారు. మోదీ, అమిత్‌షా ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి,కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానన్నారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసన సభ్యురాలు బొడిగె శోభ, మాజీ మేయర్ డి శంకర్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలశాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీ చైర్మెన్లు ఆయిన జిల్లా కలెక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడిటేషన్ కార్డులను రాష్ట్ర సమాచార శాఖ జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ గడువు ఈ నెల జూన్ 30తో ముగుస్తుండగా, ఆ గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్టు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




## పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం: ఉపముఖ్యమంత్రి భట్టి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడుతుందని, దేశవాసులకే కాదు, యావత్ ప్రపంచానికి తెలంగాణ పెట్టుబడుల స్వర్గధామం అని అన్నారు. మ్యారీగోల్డ్ హోటల్‌లో 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. 2024-25 వార్షిక రుణ ప్రణాళికపై

వివరాలు 2లో

## వాయనాడ్‌కు రాహుల్ గాంధీ రాజీనామా



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,జూన్ 19 :** కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ కేరళలోని వాయనాడ్ లోక్‌సభ స్థానానికి అధికారికంగా రాజీనామా చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని రారుబరేలీ ఎంపీ గా కొనసాగనున్నారు. లోక్‌సభ స్పీకర్ కార్యాలయానికి అధికా రంగా తెలియచేశారు. కాగా, వాయనాడ్ ఎంపీ స్థానం నుంచి రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ పోటీ చేయనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌గాంధీ పోటీ చేసిన వాయనాడ్, రారుబరేలీ రెండు స్థానాల నుంచి మెజారిటీతో గెలిచారు. కానీ, ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం రెండింటిలో ఏదో ఒక స్థానాన్ని మాత్రం రాహుల్ వదులుకోవాలి. దీంతో రాహుల్ రారుబరేలీ ఎంపీగానే కొనసాగుతారనీ, వాయనాడ్ నుంచి ప్రియాంక గాంధీ బరిలోకి దిగుతారని కాంగ్రెస్ పేర్కొన్నది.

## యూజీసీ నెట్ పరీక్ష రద్దు: ఎన్‌టీఏ ప్రకటన




**తొలి అక్షరం/దిల్లీ,జూన్ 19 :** నీట్ సహా పలు పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపణలు వస్తోన్న వేళ ఎన్‌టీఏ కీలక నిర్ణయం తీసుకుంది. జూన్ 18న నిర్వహించిన యూజీసీ నెట్ -2024 పరీక్ష రద్దు చేసినట్లు ప్రకటించింది.ఈ పరీక్షను మళ్లీ నిర్వహించాలని నిర్ణయించింది. నెట్ పరీక్షలో అవకతవకలు జరిగినట్టు గుర్తించిన యూజీసీ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. దేశ వ్యాప్తంగా 1,205 సెంటర్లలో జరిగిన ఈ పరీక్షకు దాదాపు 9లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. పారదర్శకతను కాపాడుకోవటం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర విద్యాశాఖ తెలిపింది. ఈ అవకతవకలపై సీబీఐ విచారణ జరిపించాలని నిర్ణయించింది. పరీక్షల పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని కేంద్ర విద్యాశాఖ స్పష్టం చేసింది.మరోవైపు నీట్ పేపర్ లీకేజీపై వస్తోన్న ఆరోపణలపైనా కేంద్రం స్పందించింది. సమయం కోల్పోయిన విద్యార్థులకు కలిపిన గ్రేస్ మార్కులు రద్దు చేస్తూ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. పట్నాలో నీట్ అవకతవకలపై పోలీసులు విచారణ చేస్తున్నారని వెల్లడించింది. ప్రాథమిక ఆధారాల మేరకు నీట్‌లో అవకతవకలు జరిగినట్టు నిర్ధరణకు వచ్చామని, బిహార్ ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందని పేర్కొంది.

## పవన్‌కళ్యాణ్ బాధ్యతల స్వీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 :** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన ఛార్జీ తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. పలు ఫైళ్లపై ఆయన సంతకాలు చేశారు. ఉపాధి హామీ పథకానికి ఉద్యానవన పనులను అనుసంధానించే నిధులు మంజూరు దస్త్రంపై, గిరిజన గ్రామాల్లో పంచాయతీ భవనాల నిర్మాణం ఫైలుపై ఆయన సంతకాలు చేశారు. అనంతరం ఆయన సోదరుడు నాగబాబు, ఆయా శాఖల అధికారులు, ఎమ్మెల్యేలు, జనసేన పార్టీ నేతలు పవన్‌కు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంపీ తంగెళ్ల ఉదరు శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకష్ణ శ్రీనివాస్ యాదవ్, టీడీపీ నేత, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ వర్మ తదితరులు ఉన్నారు. **హోంమంత్రిగా అనిత...** ఏపీ హోంమంత్రిగా వంగలపూడి అనిత బాధ్యతలు చేపట్టారు. సచివాలయంలోని బ్లాక్-2లో ఫైళ్లపై ఆమె సంతకాలు చేశారు. అంతకు ముందు కూతురు రష్మితతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయా శాఖ అధికారులు, నేతలు మంత్రికి అభినందనలు తెలిపారు. బుధవారం ఒక్కరోజే దాదాపు 12 మంది మంత్రులు ఛార్జీ తీసుకోవడం గమనార్హం.

# కరీంనగర్ బస్‌స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి జీవితకాలం ఉచిత బస్ పాస్

**- ప్రకటించిన టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం**
**- డెలివరీ చేసి మానవత్వం చాటిన ఆర్టీసీ సిబ్బందికి ఘన సన్మానం**

తొలి అక్షరం/కరీంనగర్, జూన్ 19:కరీంనగర్ బస్‌స్టేషన్‌లో పుట్టిన చిన్నారికి ఆర్టీసీ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడశిశువుకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది.కరీంనగర్ బస్ స్టేషన్‌లో పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణికి చీరను అడ్డుకట్టి కాన్పు చేసి మానవత్వం చాటిన తమ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం హైదరాబాద్ బస్ భవన్‌లో బుధవారం



అభినందించింది. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ వారిని ఘనంగా సన్మానించారు.ఈ నెల 16న కూమారి అనే గర్భిణీ, తన భర్తతో కలిసి భద్రాచలం బస్సు కోసం కరీంనగర్ బస్ స్టేషన్‌కు వచ్చారు. ఆమెకు బస్ స్టేషన్‌లో నొప్పులు ఎక్కువయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన ఆర్టీసీ సిబ్బంది వెంటనే 108 కాల్ చేసి సమాచారం ఇచ్చారు. ఈ లోగా నొప్పులు ఎక్కువ కావడంతో.. ఆర్టీసీ మహిళా సిబ్బంది ముందుకు వచ్చారు. చీరలను అడ్డుపెట్టి నార్మల్ డెలివరీ చేయగా ఆడపిల్ల పుట్టింది. అంబులెన్స్ సాయంతో ప్రభుత్వ ఆస్పత్రికి తరలిం చారు. తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.సమయస్ఫూర్తితో వ్యవహరించి.. సకాలంలో కాన్పు చేసిన ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవాని, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్య సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మెచ్చుకున్నారు. ఆపద సమయంలో సేవాతర్పరతను ఆర్టీసీ సిబ్బంది చాటుతుండటం గొప్ప విషయమని అన్నారు. ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చడంతో పాటు.. వారి ఆపద సమయంలో తాము ఉన్నామని భరోసా కల్పిస్తుండటం అభినందనీయమని ప్రశంసించారు.ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, చీఫ్ పర్సనల్ ఆఫీసర్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## విద్య మాత్రమే సామాజిక అంతరాలను తగ్గిస్తుంది : మంత్రి కొండా సురేఖ




తొలి అక్షరం/మెదక్,జూన్ 19: బడిబాట కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో ఉత్తేజాన్ని నింపుతుందని అటవీ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మెదక్ జిల్లా కొల్చారం జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు నోట్‌బుక్స్, దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలోని అంతరాలు పోతాయన్నారు. ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించేది విద్య మాత్రమేనని స్పష్టం చేశారు. విద్యార్థులలో ప్రతిభను వెలికి తీసి వారిని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా చూడాల్సిన గురుతరమైన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పాఠశాలలు పుః ప్రారంభమైన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందజేశామన్నారు.

## మీడియా అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలలు పొడిగింపు




తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19:రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ (గుర్తింపు కార్డు) గడువును సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీ చైర్మన్లు, జిల్లా కలెక్టర్లు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల కోసం ప్రతి రెండు సంవత్సరాలకోసారి అక్రిడేషన్ కార్డుల సదుపాయం రాష్ట్ర సమాచార శాఖ కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఆ గడువు 30వ తేదీతో ముగుస్తుండగా, గడువు తేదీని సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## నీట్ పరీక్షతో దేశం పరువు పోయింది.. కేంద్రంపై ఆర్.కృష్ణయ్య ఫైర్

తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19 : నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో దేశం పరువుపోయిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వంపై



ఫైర్ అయ్యారు. దేశవ్యాప్తంగా వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే నీట్-యూజీ వివాదంపై ఆయన స్పందించారు. కేంద్రలోని బీజేపీ పాలనలో వ్యవస్థలు అన్ని కుప్పకూలాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ, పరీక్షల నిర్వహణలో లోటుపాట్లు, అవకవతకలను దాచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని విమర్శించారు. నీట్ పరీక్షలో అవకతవకలపై ప్రధాని మోదీ మౌనం వీడాలని డిమాండ్ చేశారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడి ఉన్న అంశంపై ప్రధాని మాట్లాడకపోవడం సిగ్గు చేటన్నారు. నీట్ పేపర్ లీకేజీపై సుప్రీం కోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## త్వరలోనే రాహుల్ ప్రధాని అయ్యే అవకాశాలున్నాయి.. మల్లు రవి సంచలన వ్యాఖ్యలు



తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19: కేంద్ర ప్రభుత్వంపై ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత మల్లు రవి సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, నితీశ్ మీద ఆధారపడి ఎన్డీయే ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. వాళ్లిద్దరికి కోపం వస్తే ఎన్డీయే ఎప్పుడైనా కూలిపోతుందని తెలిపారు. గాంధీ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిత్ర పక్షాల దయాదాక్షిణ్యాలపై మోదీ ప్రభుత్వం నడుస్తుందని విమర్శించారు. తొందరలోనే ఎన్డీయే ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయేలోని చిన్న పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నామని మల్లు రవి తెలిపారు. రాహుల్ త్వరలోనే ప్రధానిఅయ్యేఅవకాశాలు ఉన్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# పోర్న్‌కు బానిసైన తండ్రి.. కూతురుపైనే కన్నేశాడు.. కాదన్నందుకు ఖతం చేశాడు..


తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 19, క్రాంతి జ్యోతి: మద్యానికి బానిసై.. నిత్యం అశ్లీల చిత్రాల చూస్తూ తన కామ వాంఛ తీర్చుకునేందుకు ఏకంగా కన్న కూతురిపైనే కన్నేశాడు. వావి వరసలు మరిచి తన వాంఛను తీర్చమని కోరటమే కాకుండా కాదన్నందుకు ఏకంగా సొంత కూతురినే అతి కిరాతకంగా హత్య చేశాడు తండ్రి. ఆపై ఏమీ ఎరగనట్లు తన కూతురు కనిపించకుండా పోయిందంటూ పోలీసులను తప్పుదోవ పట్టించేలా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.మియాపూర్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ దుర్గా రామలింగ ప్రసాద్, ఎస్ఐ రాజులతో కలిసి మియాపూర్ ఏసీపీ నర్సింహారావు ఈ ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మియాపూర్ నడిగడ్డ తండాకు చెందిన బానోతు నరేష్(35) తన కూతురు (13) అదృశ్యం అయినట్లు ఈ నెల 7వ తేదీన మియాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేశాడు. 13వ తేదీన నడిగడ్డ తండా సమీపంలోని చెట్ల పొదల్లో కుళ్లిపోయిన స్థితిలో ఓ మృతదేహాన్ని



స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఆనవాళ్ల ప్రకారం తప్పిపోయిన బాలిక(13)గా కుటుంబ సభ్యులు గుర్తించారు. హత్య కేసు నమోదు చేసుకున్న పోలీసులు నాలుగు బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయి విచారణతో పాటు సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు.బాలిక తండ్రి నరేష్ తన కూతురును వంట చెరుకు తీసుకువద్దామని చెప్పి తన బైక్‌పై నడిగడ్డ తండా సమీపంలోని చెట్ల పొదల్లోకి తీసుకెళ్లినట్లు గుర్తించారు. అక్కడ తన కామ వాంఛను కూతురుకు చెప్పటంతో వ్యతిరేకించి బిగ్గరగా అరిచింది. తన దురాలోచన గురించి కూతురు అందరికీ చెబుతుందన్న భయంతో జుట్టు పట్టి నేలకేసి కొట్టాడు. ముక్కులో నుంచి రక్తం కారుతూ అపస్మారక స్థితిలో పడిన అనంతరం పక్కనే ఉన్న బండరాయితో తలపై కొట్టడంతో బాలిక అక్కడి కక్కడే మృతి చెందింది.అనంతరం తన ద్విచక్ర వాహనంపై కొంత దూరం వెళ్లిన నిందితుడు నరేష్ కూతురు మరణించిన విషయాన్ని ధృవీకరించుకునేందుకు మరోమారు ఘటనా స్థలానికి వెళ్లి నిర్ధారించుకున్నాడు. ఇక ఇంటికి వెళ్లిన నిందితుడు నరేష్ కూతురు కనిపించటం లేదంటూ భార్యకు చెప్పి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ కేసు విచారణ చేపట్టిన పోలీసులు.. తండ్రే నిందితుడని తేల్చారు. ఈ మేరకు నిందితుడు నరేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. తానే నేరం చేసినట్లు అంగీకరించాడు.

## బొగత జలపాతానికి జలకళ

తొలి అక్షరం/ములుగు,జూన్ 19: ములుగు జిల్లా వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత వాటర్ ఫాల్స్‌కు బుధవారం జలకళ వచ్చింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతో పాటు మండలంలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షానికి గుట్టలపై నుంచి వచ్చిన వరద నీరు చేరి ప్రవాహం కొనసాగింది. కొన్ని నెలలుగా నీళ్లు లేక వెలవెలబోయిన జలపాతంలోకి వరద నీరు చేరడంతో ఆకట్టుకుంటోంది. బొగత అందాలను తిలకించేందుకు పర్యాటకులు పోటీ పడుతున్నారు.



## పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామం: ఉపముఖ్యమంత్రి భట్టి

(మొదటి పేజీ తరువాయి)

విస్తృత సమావేశంలో భట్టి మాట్లాడారు.రాజధానిలో ఒఆర్ఆర్ , ఎయిర్ పోర్టు, చౌకగా మానవ వనరులు, మంచి వాతావరణం, ఫ్రెండ్లీ గవర్నమెంట్, కాస్మోపాలిటన్ సిటీ, భాషా సమస్య లేదన్నారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. తెలంగాణలో శాంతి భద్రతలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. బలహీన వర్గాలకు రుణాలు ఇస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని, సబ్సిడీ పథకాలకు సంబంధించి ప్రభుత్వం తన వాటాను విడుదల చేస్తున్న బ్యాంకర్లు ఎందుకు సహకరించడం లేదని భట్టి ప్రశ్నించారు. సాధారణంగా బ్యాంకర్లు మంజూరులు ఇచ్చినప్పటికీ సబ్సిడీ మొత్తం విడుదలలో జాప్యం జరుగుతుంది కానీ రాష్ట్రంలో ఎందుకు వ్యతిరేకంగా పరిస్థితి కనిపిస్తుందో అర్థం కావడం లేదన్నారు.రుణాల విషయంలో ప్రైవేట్ బ్యాంకులు లక్ష్యాలు సాధిస్తున్నప్పటికీ, జాతీయ బ్యాంకులు వెనుకంజ లో ఉంటున్నాయని, జాతీయ బ్యాంకుల బ్రాంచీల సంఖ్య తగ్గడం మంచిది కాదననారు. జాతీయ, గ్రామీణ బ్యాంకులు విస్తృతంగా బ్రాండ్ ఇమేజ్ ని ప్రచారం చేసుకోవాలని, ఈ మధ్యకాలంలో జనం ఎక్కువగా ప్రైవేటు బ్యాంకుల వైపు వెళుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయని వివరించారు. బ్యాంకర్లకు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం కూడా అభివృద్ధి చెందదన్నారు. కేవలం బడా పారిశ్రామిక వేత్తలకే కాకుండా నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని భట్టి కోరారు.

## అసత్య ప్రచారాలను ఎవరు నమ్మకండి నేను పార్టీ మారడం లేదు

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్19: కొద్ది రోజుల నుండి సోషల్ మీడియాలో నాపై వస్తున్నటువంటి అసత్య ప్రచారాలను ఎవరు నమ్మకండి నేను పార్టీ మారడం లేదు.కాంగ్రెస్ మోసపూరిత హామీలను కార్యకర్తలకు విశధికరిస్తూ, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు ఎలా కృషి చేయాలో ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు నేడు పర్వతగిరి లో మీటింగ్ పెట్టడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసపూరిత హామీలు ప్రజలు ఇకనైనా తెలుసుకోవాలి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.4వేల పెన్షన్ చేస్తానని ఇప్పటివరకు ఆ ఊసే లేదు.అదే పక్క రాష్ట్రంలో రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నారు.ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ఇచ్చిన హామీలు అమలు చేయాలి.ఇప్పటివరకు రైతుబంధు డబ్బులు రైతుల అకౌంట్లోకి జమ కానే లేదు, ఆరు గ్యారెంటీలు అమలు కాకపోతే ప్రజలే వారికి బుద్ధి చెప్పే రోజులు ముందున్నాయి.కాంగ్రెస్ పార్టీ వాళ్లు సోషల్ మీడియా వేదికగా చేసుకొని నేను పార్టీ మారుతానని దుష్ప్రచారం చేస్తున్నారు.వారు ఇకనైనా ఇలాంటి దుష్ప్రచారాలు మాని ప్రజల బాగు కొరకు ఆలోచించి వారికి పనిచేస్తే బాగుంటుంది.రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ పూర్వ వైభవం రానుంది అని తెలిసి అది జీర్ణించుకోలేని కాంగ్రెస్ వాళ్లు ఇలాంటి పనికిమాలిన ప్రచారాలను చేస్తున్నారు.నేను పార్టీ మారడం లేదు.ఈ పార్టీలోనే ఉంటూ పార్టీ పూర్వ వైభవం కోసం పని చేస్తాను.మళ్లీ కెసిఆర్ సీఎం అయ్యేంతవరకు అహర్నిశలు కృషి చేస్తాను.

# పచ్చని పల్లెల్లో గుడుంబా చిచ్చు

- నర్సింహులపేట మండలంలో జోరుగా దందా
- నిత్యం మత్తులో జోగుతున్న గిరిజన గ్రామాలు
- పక్కరాష్ట్రాల నుంచి బెల్లం,పట్టిక రవాణా
- ధనార్జనే ధ్యేయంగా కల్తీ చేస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని ఎక్సైజ్,శాఖ అధికారులు
- మత్తులో చిద్రమవుతున్న జీవితాలు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్19:** పచ్చని పల్లెల్లో గుడుంబా చిచ్చుపెడుతోంది.చాపకింద నీరులా గుడుంబా వ్యాపారం విస్తరిస్తోంది. నర్సింహులపేట మండల వ్యాప్తంగా గుడుంబా తయారీ,అమ్మకాలు జోరందుకున్నాయి.అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరించడంతో వ్యాపారులు రెచ్చిపోతున్నారు.మద్యం రేట్లు పెరగడంతో నిరుపేదలు ఎక్కువగా గుడుంబా వైపు మొగ్గుచూపుతున్నారు.దీంతో మండలంలోని కొమ్ములవంచ శివారు ప్రాంతాల్లో,జయపురం శివారు తండలాల పరిధిలో,పెద్దనాగరం శివారు తండాలు, బొజ్జన్నపేట శివారు ప్రాంతాల్లో నల్ల బెల్లం రవాణాకు అడ్డగా తెలుస్తుంది.పైన పేర్కొన్న గ్రామాలతో పాటు మిగిలిన గ్రామాలకు గుడుంబా విక్రయాలు 'మూడు పువ్వులు ఆరు కాయలు'గా సాగుతోంది.ఆంధ్ర సరిహద్దు ప్రాంతం చిత్తూరు నుండి నల్లబెల్లం,పట్టిక డంప్ చేసి రాత్రివేళలో ఆటోలు,వాహనాల్లో నర్సింహులపేట మండల్లాలోని గ్రామాలకు తరలిస్తున్నారు.అటవీ ప్రాంతాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని గుడుంబా తయారు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్అధికారులు గుడుంబా తయారీ,అమ్మకాలపై దృష్టి సారించి అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### మామూళ్ల మత్తులో అధికారులు

నర్సింహులపేట మండలంలోని వివిధ గ్రామాలలో పగలు రాత్రి అనే తేడా లేకుండా వాహనాల ద్వారా అక్రమంగా తరలించి విక్రయాలు జరుగుతున్నప్పటికీ నిఘ పెట్టాల్సిన ఎక్సైంజ్ అధికారులు మామూళ్ల మత్తులో పడి పట్టించుకోవడంలేదని ఆరోపణలు మండలాల వ్యాప్తంగా వస్తున్నాయి.నర్సింహులపేట మండలంలోని నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలైన చిన్న భిన్నమైయిా విచ్చిన్నమైన కుటుంబాలు మరెన్నో మా నాటు సారా తయారీకి బెల్లంతో పాటుగా పట్టికి, యూరియా,అమోనియా, నాగా స్వరం బిల్లలు,టాబ్లెట్స్ ఇవే కాకుండా చెట్లనుండి తీసుకోబడిన కొన్ని రసాయనాలు విష పదార్థాలను కలిపి తయారు చేయడంతో అలా తయారైనటువంటి నాటు సారాను సేవించిన వ్యక్తులకు ఊపిరితిత్తులు పాడవటం క్యాన్సర్,అల్సర్ వంటి మరి ఎన్నో సమస్యలకు దారితీస్తున్నాయి. నాటు సారా బహిరంగానే విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైంజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గ్రామాల్లో పుష్కలంగా నాటు సారా లభించడంతో అధిక మొత్తంలో సేవించిన అనారోగ్య పాలవుతున్నారు. ఒకవైపు ప్రభుత్వం గుడుంబా విక్రయలు జరిపే వ్యక్తులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేయమని చెబుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూనే ఉన్నారు.

### గిరిజన గ్రామాల్లో నాటు సారా పుష్కలం

నిఘా పెట్టాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో నాటు సారా వ్యాపారస్తులు గ్రామాలలో రాజ్యమేలుతున్నారు.ఎక్సైంజ్ శాఖ అధికారులు నాటు సారా స్థావరాలపై దాడులు ఎందుకు నిర్వహిఒచడం లేదని,దాడు నిర్వహించినప్పుడు కేసులు ఎందుకు పెట్టడం లేదని తీవ్రమైన అపోహలు మండల ప్రజలకు వస్తున్నాయి.గిరిజన గ్రామాల్లో నాటు సారా పుష్కలంగా లభించడంతో తాగుడుకు బానిసలైన కొన్ని కుటుంబాలు అనారోగ్యం పాలై చిన్నాభిన్నమై విచ్చిన్నం అవుతున్నారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అధికారులు నాటు సారా విక్రయాలు అరికట్టాలని నర్సింహులపేట మండలలోని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
వందమందికి బుక్స్, పెన్నుల పంపిణీ



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్19:** నర్సింహులపేట మండల కేంద్రంలో బుధవారం సెంటర్లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు.జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసిన అనంతరం వృద్ధులకు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ మాట్లాడుతూ..భారతదేశ రాజకీయాలలో మార్పు రావాలంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమని వారన్నారు.మతోన్మాద శక్తులను తట్టుకొని దేశాన్ని కాపాడుకునే బాధ్యత రాహుల్ గాంధీ పైన ఉన్నదని వారు తెలిపారు.స్వార్థం లేని రాజకీయాలకు రాహుల్ కుటుంబం నిదర్శనమని దేశంలో ఎంతోమందిని రాజకీయ నాయకులుగా ముఖ్యమంత్రులుగా ఉన్నత స్థానంలో కులమత బేధాలు లేకుండా నిలబెట్టిన కుటుంబ వారసత్వాన్ని మనం కాపాడుకోవాలని కార్యకర్తలవారు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీతోనే ఆర్థిక సంస్కరణలు దేశ అభివృద్ధి బాగుపడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏరా నాగి రమేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్,తోట సురేష్,వెంకన్న,ఎస్టీ సెల్ అధ్యక్షులు దశ్రు నాయక్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిర్ర సతీష్ గౌడ్,వివిధ గ్రామ పార్టీ శ్రీనివాస్,అధ్యక్షులు ఉప్పలయ్య, రామకృష్ణ, మల్లయ్య, వెంకన్న,రమేష్, ఐలయ్య,మధుకర్ రెడ్డి,అనిల్ కుమార్,సురేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కాస యకన్నా,ఉపేందర్ గౌడ్,కొంపెల్లి యాకన్న, యాదగిరి, సోమన్న, అనిల్ కుమార్ యాదవ్,శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

- ముఖ్యఅతిథిగా నర్సంపేట పిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూన్19:** నెక్కొండ మండల కేంద్రంలో భారత భవిష్యత్తు ప్రధాని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలను నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కేక్ కట్ చేసి కాబోయే భారత ప్రధాని రాహుల్ గాంధీ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్,పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్,ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల నాయకులు కొల్లి వెంకట సుబ్బారెడ్డి,ఎండి అన్వర్ రావుల మహిపాల్ రెడ్డి,చల్ల పాపి రెడ్డి బొమ్మెరబోయిన రమేష్ రావుల తిరుపతి రెడ్డి,ఎన్ఎస్యుఐ బోడ శ్రీకాంత్,ఓబీసీ సెల్ మండల కార్యదర్శి ఎడ్ల వెంకన్న, రెడ్డబోయిన కుమారస్వామి,మువ్వ వెంకటేశ్వర్ రెడ్డి, పోలిశెట్టి భాను,రావుల నరసింహారెడ్డి,కక్కర్ల నాగయ్య, తాళ్లూరి తిరుపతి,ఇటికాల సంజీవ,వనం ఏకాంతం, తాళ్లపల్లి భాస్కర్,పొట్లపల్లి వీరస్వామి,ముసిన సారయ్య,ఎండి ఖలీల్,ఎండి అఫ్జల్, మోతే విక్కీ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల రుణమాఫీ అందరికీ వర్తింప చేయాలి


- తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,జూన్19:** కాంగ్రేసు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఒక లాగ ఎన్నికల తరువాత ఒక లాగ మాట్లాడటం దురదృష్టకరమని వారు అన్నారు. మీరు ప్రజలకి ఇచ్చిన గ్యారంటీలను పూర్తిగా అమలుచేయాలని,అలాగే రైతులకు రెండు లక్షలరూపాయల రైతు రుణమాఫీ అందరికీ వర్తించే విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేవలం తెల్ల రేషన్ కార్డు దారులకు మాత్రమే రుణ మాఫీ అనేది సమంజసం కాదన్నారు.తెల్లరేషన్ కార్డ్ లు రైతులందరికీ లేవని ఎన్నికల ముందు రేపు ఎన్నికలు అనంగా కూడ రుణం తీసుకోండి మేము వచ్చాక మాఫీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు.మీరే రైతులను ప్రోత్సహించి అప్పులపాలు చేశారని దుయ్యబట్టారు.ఇప్పుడు నిబంధనలు పెట్టటం ఏమిటని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.వానా కాలం పంటలు వేస్తున్నాకాని రైతులకు ఇంత వరకు విత్తనాలు కొనుగోలు చేయటానికి రైతు బందు నిధులు కూడ విడుదల చేయలేదని వెంటనే రైతుబందు నిధులు విడుదల చేయాలని కరుణాకర్ పేర్కొన్నారు. రైతుల అవసారాలకోసం మరలా ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థులను ఆశ్రయించవలసిన దుస్థితి వచ్చిందని అవేదన వ్యక్తం చేశారు.కావునా కాంగ్రేసు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని లేని యడల తెలుగుదేశం పార్టీ ఆందోళన చేయవలసి వుంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# మోడల్ స్కూల్‌లో స్పాట్ అడ్మిషన్స్

- ఆసక్తి, అర్హతగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి - ప్రిన్సిపాల్ ఆనందబాబు



**తొలి అక్షరం/నర్సింహులపేట,జూన్19:** నర్సింహులపేట మోడల్ స్కూల్ లో వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు స్పాట్ ఆడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఆనందబాబు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటన మాట్లాడుతూ..ఈ విద్యా సంవత్సరానికి గాను వివిధ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు 24న ఉదయం 11 నుండి 12.30 వరకు పరీక్ష నిర్వహిఒచి అదే రోజు సాయంత్రం 3.30ని లకు మెరిట్,సెలక్షన్ లిస్ట్ నోటీస్ బోర్డు లో తెలియపరుస్తామని ప్రిన్సిపాల్ ఆనంద్ బాబు తెలిపారు.ఈ అవకాశాన్ని ఆసక్తి,అర్హతగల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సూర్యాపేటకు వెళ్లే బస్సులు మండల బస్టాండ్లోకి వచ్చేలా చూడాలి



**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్19:** తొర్రూర్ నుండి సూర్యాపేటకు వెళ్లే ఆర్టీసీ బస్సు దంతాలపల్లి బస్టాండ్ లోకి వెళ్లకుండా అంబేద్కర్ సెంటర్ నుండి నేరుగా సూర్యాపేటకు వెళుతున్న క్రమంలో బస్టాండ్ లో సూర్యాపేటకు వెళ్లే ప్రయాణికులు బస్ కోసం దంతాలపల్లి బస్టాండ్ లో వేచి చూడలేక ఇబ్బందులా పడుతున్నారు. ఇకనైనా ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి సూర్యాపేటకు వెళ్లే బస్సులు బస్టాండ్లోకి వచ్చేలా చూడాలని మండల ప్రజలు ప్రయాణికులు కోరుకుంటున్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్‌కి ఘన స్వాగతం పలికిన జి.రాణా ప్రతాప్ రెడ్డి

**తొలి అక్షరం/చెన్నరావుపేట(నర్సంపేట),జూన్19:** కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం నుండి ఎంపీ గా ఘన విజయం సాధించి..కేంద్ర హెూంశాక సహాయమంత్రి గా పదవి బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన బండి సంజయ్ కి ప్రభ బండ్లతో రాష్ట్ర బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ, నర్సంపేట నియోజక వర్గ నాయకుడు డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డిలు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజక వర్గం లోని మండల అధ్యక్షులు,పట్టణ కౌన్సిలర్స్,ఇంచార్జ్ లు, వివిధ మోర్చాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు, బూత్ అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాదయాత్ర లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**తొలి అక్షరం/శేర్లింగంపల్లీ,జూన్19:**124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ కాలనీలో డ్రైనేజీ లైన్లు,త్రాగు నీటికి సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులతో కలిసి పీజేఆర్ నగర్లో పర్యటించి పాదయాత్ర చేస్తూ సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...కాలనీలో ప్రధానంగా ఉన్న డ్రైనేజ్ సమస్యను అతిత్వరలో పూర్తి చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.కాలనీ లోని డ్రైనేజ్ లైన్స్ కు సంబంధించి అవసరమైన బడ్జెట్ ను ఎస్టిమేషన్ వేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అలాగే కొంతమంది త్రాగు నీరు సరిపడా రావడం లేదని విన్నవించగా సమస్య ఎక్కడ ఉందో తెలుసుకుని పరిష్కరించాలని వాటర్ వర్క్స అధికారులకు తెలిపారు.కాలనీలో పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉందని,చెత్తను రోడ్ల మీద లేదా బిల్డింగ్ ల మధ్యలో వేయడం వల్ల పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉందనీ కాలని వాసులకు సూచించారు. కాలని వాసులు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని,తడిచెత్తా,పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చే చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని సూచించారు.చెత్తను నాలాలలో గాని,రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిఎచ్ఎంసి అధికారులు,వాటర్ వర్క్స మేనేజర్ ఝాన్సీ,వర్క్ ఇన్స్పెక్టర్స్ రవి కుమార్, రవీందర్ రెడ్డి,సూపర్వైజర్ నాగ రాణి,సూపర్వైజర్ డి.నరసింహులు,సూపర్వైజర్ శివ,ఎస్ఎఫ్ఎ మల్లేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు మరేళ్ల శ్రీనివాస్,సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, భాస్కర్,బాలస్వామి,యాదగిరి, సంగమేష్,అగ్రవాసు,వాలి నాగేశ్వరరావు, మధులత, భిక్షపతి,మహేష్,సంతోష్ బిరాదర్,స్వప్నలు పాల్గొన్నారు.



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**- నాయకులతో కలసి కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్**

**తొలి అక్షరం/పెద్దవంగర,జూన్19:**పెద్దవంగర మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ మాట్లాడుతూ...రాహుల్ గాంధీ కుటుంబం భారతదేశం కోసం,భారతీయుల అభివృద్ధి కోసం ప్రాణ త్యాగాలు చేసిందన్నారు. రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉన్న సోనియా గాంధీ పదవి త్యాగం చేసిందనీ అన్నారు. త్యాగాల కుటుంబంలో పుట్టిన రాహుల్ గాంధీ,హాత్ సే



హాత్ జోడోయాత్ర పేర దేశ నలుమూలల తిరిగి ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారనీ గుర్తుచేశారు.రెండు పార్లమెంట్ నియోజకవర్గాల్లో ప్రజల మద్దతు తో భారీ మెజారిటీతో విజయం సాధించి కొంత తేడాలో ప్రధాన మంత్రి కాలేకపోయాడనీ అన్నారు.కానీ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభంజనాన్ని సృష్టించాడన్నారు.దేశ సర్వతోముఖ అభివృద్ధి కోసం బిజేపి పై పోరాటం చేస్తూ రాబోయే రోజుల్లో బిజేపిని చిత్తుగా ఓడించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,ఎస్టీ సెల్ అధ్యక్షులు సీతారాం నాయక్,పట్టణ అధ్యక్షులు అనపురం శ్రీనివాస్,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్,పట్టణ యూత్ అధ్యక్షులు అనపురం వినోద్,గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దల ఉప్పలయ్య,పవన్,ముత్తినేని శ్రీనువాస్, మల్లేష్ లింగమూర్తి,బానోత్ వెంకన్న,సంతోష్లు పాల్గొన్నారు.

## అమీనాబాద్ ఆదర్శ పాఠశాలలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూన్19:**చెన్నారావుపేట మండల కేంద్రంలో అమీనాబాద్ ఆదర్శ పాఠశాల లో 2024-25 విద్యా సంవత్సరానికి 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఖాళీలు ఉన్న సీట్లు,ఇంటర్ మొదటి సంవత్సరం లోఎంపీసీ,బైపిసి,సి ఈసి,ఎంఈసి గ్రూపు లలో ఉన్న ఖాళీల సీట్ల భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 22చివరి తేదీ వరకు పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.అంతే కాకుండా మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించొచ్చునని లేదా ఈ క్రింది నెంబర్లకు 9849004967,9703061779,9948410004 ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవచ్చునని సూచించారు.

## బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం జూన్19:** తిరుమలాయ పాలెం మండల కేంద్రం లోని బెల్లం శ్రీనివాస్ ఛాంబర్ నందు వారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశానికి రాహుల్ నాయకత్వం ఎంతో అవసరమని అన్నారు.భారత్ జోడో యాత్ర భారత్ న్యాయ్ యాత్ర ద్వారా రాహుల్ ప్రజల కష్టాలను దెగ్గర నుంచి విన్నారు అని అన్నారు.రాహుల్ గాంధీ ప్రధాని అయితే ఈ దేశంలో ఉన్న నిరోద్యోగం,పేదరికన్ని తగ్గిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్,నజీర్, బత్తుల రమేష్,రమేష్, నాగేశ్వరరావు, వీరబాబు, ఆకుల మధు,నగులమీర,ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్19:** ఏఐసీసీ మాజీ జాతీయ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ నీ వారి నివాసంలో బుధవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సి రాజేందర్ రెడ్డిలు కలిసి బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## పర్వతగిరి మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్19:**పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామ్ చందర్ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు పర్వతగిరి మండల కార్యాలయం నందు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ...కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా మణిపూర్ నుండి బొంబాయి వరకు భారత్ జూడో పాదయాత్ర ద్వారా నిజాన్ని నిర్భయంగా తెలియజేశారన్నారు. కుల,మత ప్రాంత విద్వేష రాజకీయాల ద్వారా విడిపోయి ఉన్న దేశ ప్రజలను ఐక్యం చేస్తూ వెళ్లారన్నారు.ఆకలితో ఉన్న పేదవాడికి బతుకుపై భరోసానిస్తూ పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంచడానికి కృషి చేశారన్నారు.భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపిస్తున్న నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఇనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు,దారం పూర్ణచందర్,సతీష్ రావు,యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్,చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురువ రావు,నిరంజన్, సుల్తానా,నరసయ్య,వీరస్వామి,అజయ్,వీరస్వామి, అశోక్,రాజేష్,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## చిన జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ డే

**- 10 వేల మంది పాల్గొననున్నారు బచ్చు రాధా కృష్ణ అధ్యక్షులు పిలుపు**





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్19:** నర్సంపేట అంగడి రోడ్ లంకా నిర్మల స్వగృహమందు అంతర్జాతీయ యోగ దినోత్సవం ఈనెల 21 శుక్రవారం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన వికాస తరంగిని కార్యకర్తల సమావేశం లో ఆ సంస్థ అధ్యక్షులు ఎంవీ. కృష్ణారావు మాట్లాడుతూ..21న జరిగే యోగ డే ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీ బచ్చు రాధాకృష్ణ పర్యవేక్షణలో వాలంటీర్లు గా కార్యార్ది సేవలకు వెళ్లాలని చెప్పారు.చీప్ కో ఆర్డినేటర్ దాస్యం రంగనాథ స్వామి మాట్లాడుతూ...వికాస తరంగిని హైదరాబాద్ శ్రీ చిన జీయర్ స్వామి వారి మంగళషాషానాలతో వారే ప్రత్యక్షముగా అంతర్జాతీయ యోగ డే ముఖ్య అతిథిగా వస్తున్నారు.వేదికగా వరంగల్ సీకేఎం కళాశాల ప్రాంగాణంలో విద్యార్థులకు,దిన చర్యల్లో బాగాంగా మంచి సందేశన్నిస్తారు.అనంతరం యోగాసానాలు వేయిస్తారు.యోగ డెకు మధ్య వయస్సు పెద్ద వారు, వివిధ రంగాల్లో ఉన్నవారు సుమారు 10 వేల మంది పాల్గొంటున్నారు.నర్సంపేట నుండి వాలంటీర్లు గా 30 మంది విటి సభ్యులు సేవకై వెళుతున్నారు.మానవ సేవే సర్వప్రాని సేవగా అనుకరిస్తూ ఈ కార్యక్రమంలో అందరూ ఎక్కువ సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చెయ్యాలని ఒక ప్రకటనలో రంగనాథ్ తెలియజేశారు.చివరగా మెరుగోజు రేణుక మాట్లాడుతూ..మహిళా సభ్యులు 20మంది వాలంటర్లు సేవలకు వస్తామని సభా ముకంగా చెప్పారు.అనంతరం అందరూ శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం చేసి తీర్ధ గోష్టి తో కార్యక్రమం సుసంపన్నం ఐనది.ఆతిద్యం ఇచ్చిన లంకా నిర్మలకు శ్రీలత విటి బృందం కృతజ్ఞతలు చెప్పారు.యోగ డే కార్యక్రమం విజయవంతం చెయ్యాలని వారివారి మాటల్లో చెప్పి కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీని కలిసిన ప్రేమ్ నగర్ కాలనీవాసులు



**తొలి అక్షరం/శేరిలింగంపల్లి,జూన్19:** కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ బీ బ్లాక్ కాలనీ లో గల పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది.అనంతరం ప్రేమ్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ..కాలనీలో పెండింగ్ సమస్యలైన పోచమ్మ గుడి దగ్గర 40 మీటర్ల సిసి రోడ్,శ్రీకృష్ణుని గుడి ముందు 80మీటర్ల సిసి రోడ్,పార్థు స్ట్రీట్ 80 మీటర్లు,గణేష్ టెంపుల్ దగ్గర 30 మీటర్ల సిసి రోడ్, చర్చి ముందు 30మీటర్ల సిసి రోడ్,గల్లీలో 40మీటర్లు సీసీ రోడ్డు పనులు చేపట్టాలని ఎమ్మెల్యే నీ కోరారు.అలాగే ఈద్గా నుంచి పోచమ్మ టెంపుల్ వరకు మంజీరా వాటర్ పెద్ద లైను వెయ్యాలని,చాలా గల్లీలో కరెంటు పోల్స్ ఉన్నాయి కానీ త్రీఫేస్ కరెంటు కేబుల్స్ లేవనీ వెంటనే వేయాలని ఎమ్మెల్యే ని కాలనీ వాసులు కోరడం జరిగింది.ఈ సంధర్భంగాఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ...కాలనీ వాసులు పైన పేర్కొన్న సమస్యలు ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గాంధీ సంబంధిత అధికారుల తో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. అదేవిధంగా కాలనీ లో నెలకొన్న పలు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని,కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్ల పనులు త్వరలోనే పూర్తి చేస్తామని,మంచి నీటి పైప్ లైన్ పునఃరుద్ధరిస్తామని ప్రేమ్ నగర్ కాలనీ అభివృద్ధి కి శాయాషెక్తుల కృషి చేస్తానని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.త్వరలోనే కాలనీ లో పర్యటిస్తామని,తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు.అన్ని సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. అదేవిధంగా కాలనీ లలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని ప్రజలకు స్వచ్ఛమైన,చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని ఎమ్మెల్యే గాంధీ చెప్పడం జరిగినది.నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గాంధీ పునరుద్ఘాటించారు. కాలనీ వాసులు సత్యం గౌడ్, మంగలి కృష్ణ,ప్రభాకర్,బాలా చారి,మల్లేష్,శివ, నాయుడులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్19:** తొర్రూర్ మండలం లోని గుర్తురు గ్రామానికి చెందిన పిఏ సిఎస్ డైరెక్టర్ మెరుగు ప్రకాష్ గౌడ్ తండ్రి మెరుగు భద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారితోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ పోనుగోటి సోమేశ్వరరావు,మండల అధ్యక్షులు సీతారాములు, తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు





**తొలి అక్షరం/నెల్లికుదురు, జూన్19:** యువనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక విశ్రాంతి భవనం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు పాల్గొని కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో రాహులు దేశ ప్రధాని కావడం ఖాయమన్నారు.దేశ ప్రజలు ప్రధానిగా రాహుల్‌ను చూడాలని తహతహ లాడుతున్నారని పేర్కొన్నారు. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్,బ్లాక్ కాంగ్రెస్ నాయకులు వరిపల్లి పూర్ణచందర్,ఓబీసీ మండల అధ్యక్షులు ఆకుల నరసయ్య,నెల్లికుదురు గ్రామ పార్టీ అధ్యక్షులు రత్నపురం యాకయ్య,రావిరాల గ్రామ పార్టీ అధ్యక్షులు బండపల్లి కృష్ణ,తార సింగ్ భాయి,గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోతు యాకుబ్,మండల నాయకులు గడ్డం అరుణ్ కుమార్,మాజీ ఎంపీటీసీ నరేష్,ఎండి మౌలానా,నెల్లికురు గ్రామ ఉపాధ్యక్షులు ఆకుల కొమురెల్లి,వర్రె అశోక్,సల్లు హనుమంతు,డాక్టర్ వెంకటేశ్వర్లు,మామిడాల లోకేష్,చంద్రు నాయక్,భక్కీ రెడ్డి,భూతరాజు,శ్రీను, గుండెబోయిన అశోక్ తదితరులు పాల్గొనగా వైస్ ఎంపిపి ఆధ్వర్యంలో వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్స్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి మిఠాయి లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఎల్లారెడ్డి, శ్రీనివాస్,రాజేష్,శ్రీశైలం దేవేందర్,భాస్కర్,వీరన్న, సుధాకర్,శ్రీకాంత్,భీమన్న,రమేష్,వెంకన్న,శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ చదువు బాధ్యత నాదే...

**- అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న మల్లేష్ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే - ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్19:** ఇటీవల పాపన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన టప్ప మల్లేష్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న విషయానికి స్థానిక నాయకులు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్ దృష్టి కి తీసుకెళ్లగా వారి కుటుంబాని పరామర్శించి వారి కుమారుడు ప్రణయ్ ను చదివిపించే భాధ్యత తనదే అని ఆయన ఎమ్మెల్యే భరోసాను ఇచ్చారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..దేశంలో రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే ధ్యేయమని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి రాహుల్ గాంధీ పాదయాత్ర తో ప్రజలు ఐక్యం కావడానికి కారణమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చైతన్య చౌహాన్, విజయ్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నిత్యనందం,అశోక్,మాలిక్ షాకిర్,ఖాజ పాషా,ఎర్ర ఆనంద్,మల్లిఖార్జున్,బాలు,ఇంతియాజ్, బాబా,బెన్ను,నాసిర్,లక్ష్మమ్మ,రఘు తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున కార్గేను కలిసిన ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూన్19:** ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గేను వారి క్యాంపు కార్యాలయంలో బుధవారం పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజకవర్గం సమస్యలపై చర్చించారు.

## వాటర్ పైపులు లీకేజీనీ పరిశీలించిన గ్రామపంచాయతీ సెక్రెటరీ



**తొలి అక్షరం/పర్వతగిరి,జూన్19:** వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో వర్ధన్నపేట శాసనస భ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఏనుగల్లులో వాటర్ పైపులు లీకేజీ,పెద్ద వాటర్ ట్యాంక్ లీకేజీలను పరిసీలించీ పైపూలనీ అతీకీంచీ కొత్త పైపు లైన్ కోసం ఎస్టిమేషన్ వేయించిన డిఈ,ఏఈ లు, గ్రామపంచాయతీ సెక్రెటరీ, వర్ధన్నపేట సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ కుమార్,బూత్ కన్వీనర్ మాసాని భాస్కర్,భూ పెల్లి వీరస్వామి, గ్రామపంచాయతీ సిబ్బంది,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నిదానాల కన్న రక్తదానం గొప్పది

**- ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు**

**- మెదక్ ఎమ్మెల్యే డా.మైనంపల్లి రోహిత్**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూన్19:** అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు.రాహుల్ గాంధీ జన్మదినన్ని పురస్కరించుకొని పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మినగర్ లోని ఒక గార్డెన్స్ లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రక్తదానం చేయడం వల్ల ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చని ఆయన తెలిపారు.రక్తదానం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఆయన అభినందించారు. పాపన్నపేట మండల కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి,గోవింద్ నాయక్,ఎంపిపి చందన ప్రశాంత్ రెడ్డి,మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు,బొజ్జ పవన్, ఉప్పల రాజేశ్,న్యాయవాది జీవన్ రావ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటి సరఫరా అందించండి

**- జడ్చర్ల మండలం గంగపూర్ గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్**

**- జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి**

**తొలి అక్షరం/ జడ్చర్ల టౌన్,జూన్19:** ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి పేర్కొన్నారు.మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం గంగాపూర్ గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గ్రామంలో ఎస్సీ కాలనీ లో మిషన్ భగీరథ నీటి సరఫరా సర్వే ను నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని నివాసులను నీటి సరఫరా గురించి అడిగి తెలుసుకున్నారు.నీటి సరఫరా లేని పక్షంలో వెంటనే పైపు లైన్ వేసి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జగదీశ్ కుమార్,గంగపూర్ పంచాయతీ కార్యదర్శి శివకుమార్,రామస్వామి గుట్ట తాండా కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బాదితుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**తొలి అక్షరం/దంతాలపల్లి,జూన్19:** దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన మాజీ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గోనెల రాములు ఇటీవల అనారోగ్యానికి గురై హన్మకొండ లోని సిగ్మా హాస్పిటల్ చికిత్స పొందుతుండగా బుధవారం మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సేను రాజేష్, కోరబోయిన గిర్వాని,మార్తా శ్రీనివాస్,మురళీ కృష్ణ, ప్రవీణ్,ప్రశాంత్ తదితరులు పరామర్శించి అర్థిక సహాయం అందజేశారు.



# తెలంగాణలో విద్య హక్కు చట్టాన్ని పకడబంధీగా, పటిష్ట చర్యలు తీసుకోవాలి

**- రాపోలు భాస్కర్ హైకోర్టు న్యాయవాది**



**తొలి అక్షరం/హైదరాబాద్/ జూన్ 19 :** తెలంగాణలో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ కోరారు. మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ విద్య హక్కు చట్టం కింద ప్రతి ప్రైవేట్.కార్పొరేట్ పాఠశాలలో25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలన్నారు. ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు ప్రోత్సహించడం వలన విద్యా వ్యాపారంగ మారిందని ఆరోపించారు. పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాల్సిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వాటి పేరుతో వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు వేలాది రూపాయలు ఫీజులు వాళ్లే నిర్ణయించి వసూలు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయా లని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకోరావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే తరగతుల వారీగా ఫీజు నిర్ణయించి అట్టి ఫీజులను నోటీసు బోర్డుపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో డ్రస్సులు, పుస్తకాలు అమ్మే విధానా న్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. కొత్త కొత్త బ్రాండ్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఫీజుల నియంత్రణ కోసం ప్రత్యేక రెగ్యులేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం 20 నుంచి 50% ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలన్నారు. ఒకే పేరుతో వందలాది బ్రాంచీలు పెడుతూ విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలన్నారు. ఇరుకైన గదుల్లో సేఫ్టీ లేని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి అమలు కోసం ప్రభుత్వం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి సమర్పించినట్లు స్పష్టం చేశారు.. ప్రభుత్వం స్పందించక పోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




**తొలి అక్షరం/పర్వతగిరి, జూన్ 19 :** బుధవారం రోజున పర్వతగిరి మండల కేంద్రంలో వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు పర్వతగిరి పట్టణ అధ్యక్షులు కుసం రామ్ చందర్ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మన ప్రియతమ నాయకుడు ఏఐసీసీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు పర్వతగిరి మండల కార్యాలయం నందు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్ మాట్లాడుతూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు భారత్ జోడోయాత్ర ద్వారా, మణిపూర్ నుండి బొంబాయి వరకు భారత్ జూడో నాయయాత్ర ద్వారా నిజాన్ని నిర్భయంగా చెబుతూ, కుల, మత, ప్రాంత, విద్వేష రాజకీయాల ద్వారా విడిపోయి ఉన్న దేశ ప్రజలను ఐక్యం చేస్తూ ,ఆకలితో ఉన్న పేదవాడికి బతుకుపై భరోసానిస్తూ, పేదవాడి ఆత్మగౌరవాన్ని పెంచడానికి, భారత రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపిస్తున్న నేత రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఏనుమాముల మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి సునీల్ రావు, దారం పూర్ణచందర్, సతీష్ రావు, యూత్ కాంగ్రెస్ పర్వతగిరి మండల అధ్యక్షులు నీరటి ప్రశాంత్, చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు గురువ రావు, నిరంజన్, సుల్తానా, నరసయ్య, వీరస్వామి, అజయ్, వీరస్వామి, అశోక్, రాజేష్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలి




**తొలి అక్షరం/పర్వతగిరి ,జూన్ 19 :** వరంగల్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి గణిపాక కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహమ్మద్ మోహినొద్దీన్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కట్నపల్లిలో రైస్ మిల్లులో ఆరేళ్ళ చిన్నారి సహస్ర పై జరిగిన దాష్టికాన్ని చైర్మన్ మహమ్మద్ మొయినొద్దీన్ తీవ్రంగా ఖండించారు. పసిపాపలపై జరుగుతున్న ఆరాచకాలపై ప్రభత్వం వెంటనే స్పందించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార ప్రభుత్వన్ని కోరారు. క్రూరుడు బలరాం ను జైలులో పెట్టి కాలాయాపన చేయకుండా వెంటనే కఠిన శిక్షను విధించాలని డిమాండ్ చేశారు. తల్లి ఒడిలో నిద్రిస్తున్న పాపలకు కూడా రక్షణ లేకుండా ఉంటే రక్షణ శాఖ ఏం చేస్తున్నారని , తల్లుల కడుపుకోతకు బాధ్యులు ఎవరనిప్రశ్నించారు. స్త్రీలు తమ హక్కుల కోసం పోరాడాలని , ఆడపిల్లలకు రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఆడపిల్లలు , స్త్రీలపై జరుగుతున్న అఘా యిత్యాల పట్ల చట్టారీత్య చర్యలు తీసుకోవాలని, దోషులకు బహిరంగంగా శిక్షలు వేస్తే రానున్న రోజుల్లో ఇలాంటి దుష్కరి ణామాలు జరగవని తెలిపారు. అత్యాచారం చేసి, హత్య చేసి ఆధారాలతో దొరికిన మానవ మృగానికి తగిన శిక్ష పడే వరకు పోరాడుతుందని చైర్మన్ మొయినొద్దీన్ తెలిపారు. మాతృ మూర్తులకు రక్షణ లేకుండా చేస్తున్న బలరామ్ లాంటి క్రూర మృగాలకు తగిన శిక్షలు వేసి మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కల్పించిన రోజే వారు స్వేచ్ఛగా జీవించ గలుగుతారని మహిళా విభాగపు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఫరాన తెలిపారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేణు గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వి. గోవర్ధన్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఆర్గనైజేషన్ సభ్యులు రఘువీర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అవార్డు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావూరి శ్రీనివాస్ శర్మ






**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),జూన్19:** మానవ హక్కుల పరిక్షణ ప్రజాసమితి అధ్వర్యంలో జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి జాతీయ సేవారత్న అవార్డును ఈ నెల 20వ తేదిన ఖమ్మం రూరల్ జిల్లా రెడ్డిపల్లి గ్రామంలోని మారెమ్మ గుడి దగ్గర ఆర్ కే ఫంక్షన్ హాల్ లో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ కవి,శాసనా చారిత్రక పరిశోధకులు,సినీ రచయిత,శ్రీనాథ మహాకవి వంశీకులు కావూరి శ్రీనివాస్ శర్మ పాల్గొని జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపికైన అభ్యర్థులకు బహుకరిస్తారు.

# ధరణి దరఖాస్తులు పెండింగ్ ఉండొద్దు

**- కలెక్టర్ జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి**



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూన్19:** ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ దరఖాస్తులు త్వరగా తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించాలని మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి తహశీల్దార్‌ను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఆమె ధరణి దరఖాస్తుల పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజా సమస్యలపై రెవెన్యూ సమస్యలపై నిర్లక్ష్యం వహించొద్దని అన్నారు.ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు.అంతకు ముందు కలెక్టర్ కు తహశీల్దార్ సత్యనారాయణ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ రాజీవ్ రెడ్డి పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# బాధితుని పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నాము

**తొలి అక్షరం/పర్వతగిరి , 19 జూన్ :** ఈరోజు బుధవారం పర్వతగిరి గుండమల్ల సందీప్ తండ్రి పిర్యాదు మేరకు పర్వతగిరి మండలంలోని గోపనపల్లి గ్రామానికి చెందిన గుండమల్ల సందీప్ బుధవారం ఉదయం పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వరంగల్ కు వెళుతుండగా అనంతారం గ్రామానికి చెందిన మేకరి దేవేందర్ లిఫ్ట్ అడగడంతో అతని ఎక్కించుకొని వరంగల్ పోతున్న తరుణంలో అనంతారం గ్రామ శివారు నర్సరీ వద్ద సుమారు ఉదయం 9.30 గంటలకు సమీపంలోని ఎదురుగా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బొమ్మెర రమేష్ తన ద్విచక్ర వాహనం అతివేగంతో వచ్చి ఢీకొట్టాడు ఈ ఘటనలో సందీప్ దేవేందర్ లకు తీవ్ర గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం వరంగల్ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు సందీప్ తండ్రి రాజమల్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై జి వెంకన్న తెలిపారు.

## అందుకే టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌లతో అవగాహన ఒప్పందం చేసుకున్నం: సీఎం రేవంత్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్ , 19 జూన్ :** రాష్ట్రంలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇవాళ ఆయన హైదరాబాద్ మల్లేపల్లి ఐటీఐలో ఏటీసీలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐటీఐలను ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ఇందుకోసం రూ.2,324.21 కోట్ల నిధులతో కార్యచరణను సిద్ధం చేశామని తెలిపారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్గ్రేడ్ చేయనున్నామని చెప్పారు. ఏటీసీల్లో ఆధునాతన సామగ్రి ఏర్పాటు చేసి ఆధునిక పరిశ్రమలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేలా టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ తో అవగాహన ఒప్పందం చేసుకున్నామన్నారు. అలాగే ఏటీసీల్లో శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను నియమించనున్నట్లు చెప్పారు. పోరాడి తెలంగాణ సాధించుకున్న యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. సర్టిఫికెట్తోపాటు నైపుణ్యం ఉంటేనే రాణించగలుగుతారని పేర్కొన్నారు.




# దివ్యాంగుల పెన్షన్ పెంచకపోతే రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తాం

**తొలి అక్షరం/హైదరాబాద్ 19 జూన్ :** అఖిల దివ్యంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కే. నాగేశ్వర్ రావు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు పెంచుతామని హామీ ఇచ్చింది కానీ 6 నెలలైనా ఇంతవరకు అమలు చేయలేదు.వచ్చే మంత్రి మండలి సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకోకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు

